కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలి

భూత్పూర్ : సమీక్షలో మాట్లాడుతున్న సీఈవో రాఘవేంద్రరావు

- జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు

భూత్పూర్, మే 22 : పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలని జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా తాగునీటి సౌకర్యం, ఉపాధి పనుల కూలీలు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, చెత్తను వేరు చేయడం వంటి పనులపై ఆరా తీశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా స్థానిక వనరులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. వైకుంఠధామాలు, డంపింగ్ యార్డ్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సక్రమంగా విధులు నిర్వర్తిస్తే ఆ గ్రామంలో సమస్యలు ఉండవని స్పష్టం చేశారు. ఫిష్ పాండ్స్‌ను ఉపాధి పనుల్లో జోడించామని, ఈ విషయాన్ని రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ నర్సింహులు, డీపీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి, ఏపీవో విమల, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ఊట్కూర్, మే 22 : అత్తింటి వేధింపులు తాళలేక ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రుద్ర సముద్రంలో చోటుచేసుకున్నది. స్థానికులు, హెడ్‌కానిస్టేబుల్ సురేందర్‌గౌడ్ కథనం మేరకు.. రుద్రసముద్రానికి చెందిన నర్సప్ప, హాజమ్మ దంపతుల కుమార్తె రాధ (23)కు అదే మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన నడిపి శ్రీనివాస్‌తో ఐదేండ్ల కిందట వివాహం కాగా వీరికి ఇద్దరు కుమారులున్నారు. కొన్నాళ్లుగా రాధను ఆమె భర్త శ్రీనివాస్‌తోపాటు మామ వెంకటయ్య, అత్త కుర్మమ్మ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈక్రమంలో మనస్తాపానికి గురైన రాధ మంగళవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా దవాఖానాకు తరలించారు. మృతురాలి తల్లి హాజమ్మ ఫిర్యాదు మేరకు శ్రీనివాస్, అతడి తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు.

భాగ్యరెడ్డివర్మ జీవితం స్ఫూర్తిదాయకం

- కలెక్టర్ రవినాయక్
- ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి

పాలమూరులో భాగ్యరెడ్డివర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్, అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 22 : దళిత జాతుల హక్కుల కోసం పోరాడిన సంఘ సంస్కర్త, వైతాళికుడు భాగ్యరెడ్డివర్మ అని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని, ఆయన జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి పాండుతోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

నారాయణపేట టౌన్, మే 22 : భాగ్యరెడ్డివర్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ తన విద్యార్థి దశనుంచే చదువులో రాణిస్తూ తోటి వారితో సఖ్యతగా మెలిగేవారన్నారు. చదువు విలువ, తెలంగాణ ప్రాంత భౌగోళిక స్వరూపం, వెనుకబాటుతనం గురించి అప్పటి పాలకవర్గంతో చర్చిస్తూ మెరుగైన సమాజం కోసం అహర్నిశలు శ్రమించాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి, జెడ్పీ సీఈవో జ్యోతి, డీఎస్‌వో సుదర్శన్, ఏవో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మే 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగానే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేశ్‌చంద్ర, వైద్య సిబ్బంది రాములు, శ్రీనివాస్, రాఘవేందర్, శరభలింగం ఉన్నారు.

జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 22: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి మాలల ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిరంజన్ నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, ఉద్యోగుల సంఘం సలహాదారుడు కృష్ణయ్య, సెక్రటరీ మనోహర్, రాష్ట్ర కార్యదర్శి నర్సింహులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోపాల్ పాల్గొన్నారు.

రేపు పాలిసెట్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 22 : ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి పాలిసెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 3,332 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు.

పాలెంలో విత్తన మేళా..

నారాయణపేట రూరల్, మే 22 : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ పాలెం ఆధ్వర్యంలో శుక్రవారం విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు ఏఈవో ప్రశాంతి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేళాలో వివిధ రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను అమ్మకానికి ఉంచుతారని, వాటిపై శాస్త్రవేత్తలు పూర్తిగా అవగాహన కల్పిస్తారన్నారు. ఆసక్తి ఉన్న రైతులు శుక్రవారం 10 గంటలలోగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెంలోని వ్యవసాయ కేంద్రానికి చేరుకోవాలన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి అడ్మిషన్లు

అడ్మిషన్ ఫారాలతో విద్యార్థినులు, కళాశాల అధ్యాపకులు

పాలమూరు, మే 22 : మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, లైఫ్ సైన్సెస్, బీఏ, బీకాం, కంప్యూటర్ అప్లికేషన్ ప్రోగ్రాంలో ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మాధ్యమంలో విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం దోస్త్ యాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ లావణ్య, రాజేశ్వరి, త్రివేణి, శ్వేత, మంజుల, సునీత తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

దేవరకద్ర, మే 22 : మండల వ్యవసాయ కార్యాలయంలో జీలుగ విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నట్లు వ్యవసాయాధికారి రాజేంద్ర అగర్వాల్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 65శాతం రాయితీపై 120బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని.. 30కేజీల బస్తా ధర రూ.1,116ఉంటుందన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుతోపాటు వ్యవసాయాధికారి వద్ద అనుమతిపత్రం తీసుకెళ్లి విత్తనాలను పొందాలన్నారు.

పంపిణీకి సిద్ధంగా..

ఊట్కూర్, మే 22: మండలంకేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో 100 బస్తాల జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఏవో గణేశ్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. నర్వ ఆగ్రో రైతు సేవా కేంద్రంలో 50 బస్తాలు, పీసీసీఎస్‌లో 50బస్తాలు ఉన్నాయన్నారు. అవసరమైన వారు ఆధార్ కార్డ్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలను సంబంధిత ఏఈవో, ఆగ్రో రైతు సేవా కేంద్రం నిర్వాహకులకు అందించి విత్తనాలు పొందాలని సూచించారు.

గిరిజనుల ప్రత్యేక పూజలు



కాళీమాత, తూల్జాభవానీ మాతకు పూజలు చేస్తున్న గిరిజనులు

రాజాపూర్, మే 22 : మండలంలోని బదిలీతండాలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దేవతలైన కాళీమాత, తూల్జాభవానీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు హన్యానాయక్, సేవ్యానాయక్, శ్రీనివాసులు, రాజునాయక్, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, అనిత్, శంకర్ పాల్గొన్నారు.

అంజన్నకు పూజలు

ఊట్కూర్, మే 22 : మండల కేంద్రంలోని ఎల్బీనగర్‌లో పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు స్వామి వారికి అభిషేకం, అలంకరణ, హోమం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. గురువారం సాయంత్రం నిర్వహించే రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఓయూలో రిపోర్ట్ చేసిన లక్ష్మీకాంత్ రాథోడ్

పాలమూరు, మే 22 : పాలమూరు విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ మూడేళ్లు విజయవంతంగా పనిచేసి బుధవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణకు జాయినింగ్ రిపోర్ట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనను టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొ.మనోహర్, ప్రొ.దీప్లా, రాజేశ్‌కుమార్, సత్యనారాయణ, ఓయూ ఇన్‌చార్జి వీసీ దానం కిశోర్ గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

మక్తల్ టౌన్, మే 22 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తి ఏర్పాటు చేయాలని ఎంఈవో వెంకటయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల పునః ప్రారంభానికి కొన్ని రోజులే ఉన్నందున అమ్మ ఆదర్శ కమిటీల రూపకల్పన ప్రకారంగా పాఠశాలలకు అవసరమైన వసతులను వందశాతం పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలను సిద్ధంగా ఉంచాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులకు సూచించాలన్నారు.

'కురుమూర్తి' ఆలయ అర్చకుడు మృతి

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), మే 22 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తిస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరాచార్యులు(63) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆలయ ఈవో మదనేశ్వర్‌రెడ్డి వెంకటేశ్వరాచార్యులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.20వేలు అందజేశారు.

వేబ్రిడ్జిని వినియోగంలోకి తీసుకురావాలి

నారాయణపేట, మే 22 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద నిర్మించిన వేబ్రిడ్జిని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని బీకేఎస్ రాష్ట్ర జోనల్ సెక్రటరీ వెంకోబా అన్నారు. బుధవారం బీకేఎస్ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వేబ్రిడ్జిని ప్రారంభించకపోవడంతో రైతులు, వ్యాపారులకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు. మార్కెట్ యార్డులో వేబ్రిడ్జి లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి తూకం చేయించుకోవాల్సి వస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, సహాయ కార్యదర్శి ప్రభుమిస్కిన్, పట్టణ అధ్యక్షుడు వెంకటప్ప, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Uppari Shekar S/o Kistappa, age 36 years, Occ: Business, R/o H.No. 4-36/2, Thalamkeri Vil., Krishna Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.17, admeasuring 170 Sq.Yrds., out of Sy.No.89/A/A, situated at Kamath Narva Shivara, Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.18, **West:** Plot No.16, **North:** 18 Ft wide Road, **South:** 7 Ft. Lane.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Sakali Anand S/o Chakali Pedda Laxman, age 35 years, Occ: Business, R/o H.No.2-47, Bhairamkonda Vil., Narayanpet Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential Plot No.40, 41, 48 & 53 together admeasuring 729.50 Sq. Yrds., out of Sy.No. 148/1a, 149/1a, 148/2, 149/2a, 148/2/a, 149/2, 148/1, 149/1 situated at Sri Raghavendra Real Estates, Brundavan Colony, Bhairamkonda Village Shivara, Narayanpet Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 15 Ft wide road, **West:** Land of Sakali Anand, **North:** Land of Sakali Anand, **South:** Plot No. 42, 46, 47 and 15 Ft wide road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Koram Ravi Kumar Reddy S/o Shiva Reddy, age 36 years, Occ: Business, R/o H.No.2-91/1, OM Nagar street, Utkoor Village & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** Koram Laxmi W/o Shiva Reddy, age 57 years, Occ: Business, R/o H.No.2-91/1, OM Nagar street, Utkoor Village & Mandal, Narayanpet Dist. **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.26, admeasuring 200.00 Sq.Yrds., out of Sy.No.691/a situated at Utkoor Village shivara of Utkoor Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 20 Ft wide road, **West:** Plot No.18, **North:** 20 Ft wide road, **South:** Plot No.25.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chennaiah Kurmaiah Kumar S/o Kurmaiah Kumar, age 50 years, Occ: Business, R/o H.No. 5-48/1, Jaklair Vil., Makthal Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential Plot No.65, admeasuring 207.50 Sq.Yrds., out of Sy.No.239/a, situated at Sri Gayathri Colony, Makthal Shivara, Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** Remaining land, **West:** 20 Ft wide road, **North:** Remaining land, **South:** Plot No.66.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు V. Srinivas S/o Late V. Narayana, age 53 years, Occ: Business, R/o H.No.4-90, Nehru Gunj, Makthal town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing No. 4-87, constructed in residential plot admeasuring 272.13 Sq.Yrds., plinth area, Mud Roof Area 900 SFT., Tin Shed Area 1800 SFT., situated in Block No.4, Nehru Gunj, at Makthal Village, Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** Gunj Road, **West:** House of Shivaji Rao, **North:** Gunj internal Road, **South:** Gunj internal Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mala Narsimulu Pedda S/o Thimmanna, age 51 years, Occ: Business, R/o H.No.2-44/2, Boinpally Vil., Narayanpet Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.67, admeasuring133.33 Sq.Yrds., out of Sy.No.246/a/A, 252/a/A, 253/a/A, 254/a/A, 255/a/A, 246/a/e, 253/a/e, 254/a/e, 255/a/e, 252/a/e, situated at Pallabuzurgu Shivara, Narayanpet Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 25 Ft wide Road, **West:** Plot No.54, **North:** Plot No.66, **South:** Plot No.68.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీలో ఉద్యోగ మేళా

పాలమూరు, మే 22 : మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం కరూర్‌వైశ్య బ్యాంక్ వారు టీఎస్‌కేసీ, ప్లేస్మెంట్‌సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగాలు పొందిఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. మేళాకు 56మంది హాజరైనట్లు ప్లేస్మెంట్ కన్వీనర్ కేశవర్ధన్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లావణ్య, మధుసూదన్, టీఎస్‌కేసీ మెంటర్ స్వరూప పాల్గొన్నారు.

కార్మికశాఖ సహాయనిధిని పెంచాలి

ఊట్కూర్, మే 22 : పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు అందించే సహాయనిధిని పెంచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మల్లేపల్లిలో భవన నిర్మాణ కార్మికురాలు మణెమ్మకు మ్యారేజ్ గిఫ్ట్ కింద రూ.30వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ అన్ని రంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డును పొందాలని సూచించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కిష్టప్ప, హన్మంతు, బాలకిష్టప్ప, అయ్యప్ప పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మిడ్జిల్, మే 22 : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో జ్వరాల బారిన పడిన బండ్లగడ్డ ఏరియాలో పర్యటించి ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధుల నిఘా అధికారి శశికాంత్, జిల్లా మల్లేరియా అధికారి భాస్కర్‌నాయక్, మండల వైద్యాధికారి శివకాంత్, జిల్లా వైద్య బృందం సభ్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రైతు భరోసా నగదు జమ చేయాలి

ధన్వాడ, మే 22 : అన్నదాతలను ఆదుకునేందుకు జూన్ రెండో వారంలోగా రైతు భరోసా నగదును జమ చేయాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సునీల్‌రెడ్డి బుధవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది జూన్‌లోనే రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు ఎకరాకు రూ.15వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

కళల్లో ప్రావీణ్యం సంపాదించాలి

నారాయణపేట టౌన్, మే 22 : చిన్నారులు తమకు నచ్చిన కళల్లో ప్రావీణ్యం సంపాదించాలని బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జనరల్ ఫిజీషియన్ కార్తీక్ జన్మదినం సందర్భంగా బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో బాలకేంద్రంలోని చిన్నారులకు నోటుబుక్‌లు, మిఠాయిలు, స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలకేంద్రం సిబ్బంది నర్సింహులు, వసంత్‌కుమార్, రామకృష్ణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సెలవులను వృథా చేయొద్దు

నారాయణపేట రూరల్, మే 22 : వేసవి సెలవులను వృథా చేయకుండా చిన్నారులు తమకు నచ్చిన కళల్లో ప్రావీణ్యం సంపాదించాలని బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి సూచించారు. ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నృత్యం, గాత్రం, చిత్రలేఖనం, సితార్, తబలా వంటి కళలపై చిన్నారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. బాలకేంద్రానికి తమ పిల్లలను పంపాలని చిన్నారుల తల్లిదండ్రులకు ఆయన సూచించారు.

యూనియన్ బ్యాంక్‌లో సిబ్బంది కొరత

ధన్వాడ, మే 22 : మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో సిబ్బంది కొరతతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాది కాలం గా జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో రైతులు రుణాలు చెల్లించడానికి, పొందడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని గ్రామీణ రైతులు వా పోతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి బ్యాంకులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

సమయపాలన పాటించాలి

- అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలి
- పేట కలెక్టర్ శ్రీహర్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 22 : అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర